RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 107 పేజీలు: 08 బుధవారం01 అక్టోబర్ 2025



## ఆడపిల్లల జోలికొస్తే తాట తీస్తా..

ప్రజా గొంతుక డెస్క్ ప్రతీ సిటిజన్ ఒక పోలీస్ ఆఫీసర్.. పౌరులకు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని సూచించారు. పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసుకు తెలంగాణ పోలీసులు మారుపేరు.. పీపుల్ వెల్ఫేర్ పోలీసుగా తయారు చేస్తామని కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య ఉంది.. పీపుల్ వెల్ఫేర్ పోలీస్ కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్తామని అన్నారు. దాంతో పాటు నగరంలో మరో పెద్ద సమస్య డ్రగ్స్.. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం.. ఈగల్ టీంను కూడా మరింత బలోపేతం చేస్తాం.. ప్రభుత్వం కూడా డ్రగ్స్‌పై సీరియస్‌గా ఉందని చెప్పుకొచ్చారు.ఆడపిల్లలు.. చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడితే ఊరికోము.. ఇక నుంచి చాలా సీరియస్ యాక్షన్ ఉంటుంది. ఆడపిల్ల జోలికి వెళ్ళేటపుడు ఇంట్లో తల్లి పిల్లను గుర్తు తెచ్చుకోవాలి.. అలాంటి ట్రీట్మెంట్ ఇస్తాం.. ప్రజల వెంట హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారు.. ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను.. అని సజ్జనార్ భరోసా ఇచ్చారు

## దసరాకు చుక్కా.. ముక్కా బంద్



ప్రజా గొంతుక డెస్క్ దసరా పండక్కి చుక్క, ముక్క తిందాం అంటే ముందే ప్లాన్ చేసుకోవాలని ప్రజలు అనుకుంటున్నారు. హిందువులలో పెద్ద పండుగ దసరా కావడంతో వ్యాపారస్తులు కూడా ప్రజలకు అనుకూలంగా ముందు రోజే మాంసం అమ్మాలని ప్లాన్ చేస్తున్నారు. మాంసం వ్యాపారస్తులు ప్రజలకు ముందస్తు సమాచారం ఇస్తున్నారు. అందుకే ముందు జాగ్రత్తగా ఈ రోజే రెండు రోజులకు సరిపడా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సోమవారం రాత్రి సమయంలో లేదా మధ్య రాత్రి ముందస్తు గా మటన్, చికెన్, మందు తెచ్చుకొని , మరుసటి రోజు దసరా పండుగ చేసుకోవాలని అనుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో ఒక రోజు తర్వాత బుధవారం రోజున దసరా పండుగ చేసుకోవాలని ఆలోచన చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రజలు రెండు రోజులు దసరా పండుగ చేసుకుంటారు.



## స్టాలిన్‌కి విజయ్ సవాల్

ప్రజా గొంతుక డెస్క్ కరూర్ సభలో తాను కాని, తన పార్టీ నిర్వాహకులు కాని ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించ లేదని టీవీకే అధినేత విజయ్ తెలిపారు. ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటే తనపైన తీర్చుకోవాలని, వారిని తాకవద్దని నేరుగా ముఖ్యమంత్రి స్టాలిన్ పేరు చెబుతూ విజయ్ సవాలు చేశారు.

## సినిమాలు పైరసీ చేస్తే కఠిన చర్యలు

ప్రజా గొంతుక డెస్క్ కొన్నేళ్లుగా టాలీవుడ్‌ను పట్టిపీడిస్తోన్న పైరసీ సైట్‌కు సీవీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. భారీ పైరసీ ముఠాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను టాలీవుడ్ సినీ పెద్దలకు పోలీసులు వివరించారు. సినిమాలు థియేటర్ రిలీజ్ రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో తెలుసుకుని అందరూ షాక్ అయ్యారు. హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే సహకరిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. టింగ్ సందర్భంగా సీవీ ఆనంద్ పైరసీ ముఠాలకు వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం అని చెప్పారు. 'ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటాము. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నాము. ఐబొమ్మ నిర్వాహకులను సైతం పట్టుకుంటాం' అని చెప్పారు. ఐబొమ్మకు చెందిన నలుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.




## బీఆర్ఎస్ సర్కారు బాకీలు మేము చెల్లిస్తున్నాం:



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ వాళ్లకు.. అప్పు అనే మాట పలికే అర్హత లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం01 అక్టోబర్ 2025

# భద్రాచలం నుండి వెంకటాపురం రాకపోకలు బంద్





భారీ వర్షాలకు బోధపురం జిన్నల వాగు బ్రిడ్జి నీట మునిగింది వెంకటాపురం సెప్టెంబర్ (30) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోదాపురం గ్రామపంచాయతీ పరిధిలో భద్రాచలం నుంచి వెంకటాపురం కి వెళ్లే రహదారి గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు అడివి ప్రాంతాల నుంచి వచ్చిన నీరు మరియు పైన ఉన్న ప్రాజెక్టు వరద పోటుకు గోదావరి ఉధృతంగా ప్రవహించడం. మరియు జిన్నలవాగులో నీరు నిలువ ఉండడంతో భద్రాచలం నుండి వెంకటాపురం వెళ్ళు రహదారి పై పూర్తిగా నీరు నిలవడం తో రాకపోకలు స్తంభించాయి. కానీ వాహనదారులు ఆ ఆలుబాక జిన్నల వాగు ప్రమాదపు బ్రిడ్జి మీద కాలినడకన దాటే బాటసారిలు మరియు ద్విచక్ర వాహనాలు దాటించే క్రమంలో ప్రమాదాల కి గురవుతున్నారు.కానీ సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి కి మండల తహసిల్దార్ కి గ్రామస్తులు చరవాణి తో మాట్లాడి సమస్యను చెప్పిన, రోడ్డుకి అడ్డంగా భారీ గేట్లు గాని, ప్రమాదానికి అడ్డుకోవడానికి గ్రామపంచాయతీ సిబ్బంది గాని లేదా పోలీస్ సిబ్బంది గానీ ఎవరు ఇక్కడ పర్యవేక్షించడానికి పెట్టలేదు.దీనితో వాహనదారులు జిన్నల వాగు మునిగిపోయిన బ్రిడ్జి మీద రాకపోకలు సాగిస్తూ ఉండగా అప్పటికే ధ్వంసమైన రోడ్ల గుంతలలో పడి గాయాలపాలు అవుతున్నారు. ఇది ఇలాగే ఉంటే మరణాలు సంభవించే అవకాశం ఉంది. కాబట్టి తక్షణమే తహసిల్దార్ గారు కానీ ఘటన స్థలాన్ని పర్యవేక్షించి ప్రమాద హెచ్చరికలు బారికెట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చర్ల మండలం లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) సోమవారం మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో! బంగారు బతుకమ్మ ఉయ్యాలో!అంటూ చర్ల మండలంలోని,రఘు థియేటర్ మెయిన్ రోడ్డు లో మారుమోగింది.ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి. గులాబీ పువ్వులతో బతుకమ్మలను పేర్చారు.అనంతరం మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు ఏర్పాట్లు చేశారు.సాయంత్రం బతుకమ్మ గద్దెవద్ద ముగ్గులు వేసి బతుకమ్మలు పెట్టి,ఏర్పాటు చేసిన డీజే సౌండ్ పాటలకు అనుగుణంగా మహిళలు ఆటలు ఆడారు.మహిళలు అందరు కలిసి బతుకమ్మలకు పూజలు నిర్వహించి,అనంతరం తెగడ తాళి పేరులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# వీధి దీపాలు అందజేత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 30 : మెదక్ జిల్లా. శివయ్య గూడెం తండలో వీధిదీపాలు లేక రాత్రి సమయంలో తండావాసులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకొని లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా తన సొంత నిధులతో 25 వీధి దీపాలను తండావాసులకు అందజేయడం జరిగింది. తండాలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తేవాలని, తెలపడం జరిగింది. పార్టీలకు అతీతంగా లచ్చిరెడ్డిగూడెం శివయ్య గూడెం ఉమ్మడి గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ఉప్పరి ఆంజనేయులు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలపడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల తప్పకుండా పోటీ చేస్తా.




లచ్చిరెడ్డి గూడెం బీసీ ముద్దుబిడ్డ ఉప్పరి ఆంజనేయులు.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 30: మెదక్ జిల్లా. శివంపేట మండలం, లచ్చిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీసీ ముద్దుబిడ్డ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పరి ఆంజనేయులు పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తానని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలపడం జరిగింది.

# అమల్లోకి ఎన్నికల కోడ్ ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు







గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ పార్టీల ఫ్లెక్సీలు, వాలు పోస్టర్లు, జెండాలను గోడపై అంటించిన ప్రచార పత్రాలను తొలగించాలని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంటనే రంగులోకి దిగారు మండలం పలు గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో మంగళవారం ఫ్లెక్సీలు వాలు పోస్టర్లు జెండాలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు



# దుర్గామాతకు ప్రత్యేక పూజలు

వలిగొండ ప్రజా గొంతుక మండల పరిధిలోని అరూర్ గ్రామంలో బీసీ కాలనీలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి దంపతులు దుర్గా మాత పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు అన్నారు.దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులకు 11011/- రూపాయలు పూజా సామాగ్రికి అందజేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,నాయకులు బండారు చిన్న నరసింహారెడ్డి,ఎలిమినేటి పెంటయ్య,లోతుకుంట రాములు,లక్ష్మణ్,బైకాని మల్లేశం,చిలకమర్రి బ్రహ్మచారి, యాదయ్య,మల్లేశం, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమారుర్ గ్రామంలో దుర్గ మాతకు ప్రత్యేక పూజలు







ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి మండలం / అక్టోబర్ 01 చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారు గ్రామంలో దేవాలయ కమిటీ సభ్యులు గుండా వెంకటస్వామి, దాడి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో, గ్రామ రైతు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో, గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల్లో ఉత్సవాలలో సందర్భంగా దేవాలయ ఆలయ ప్రాంగణంలో కొలువైన దుర్గ మాత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అనంతరం గ్రామ ప్రజలందరూ దుర్గామాత దేవి దర్శనం చేసుకోవడం జరిగింది. వందలాదిమంది భక్తులతో ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాలు కిటకిటలాడుతూ జన సందోహంతో ఆనంద ఉత్సవాలతో సంబరాలు నిర్వహించడం జరిగింది. గుడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎన్నో కష్టాలు మనల్ని వేటాడుతూ భయకంపితుల్ని చేస్తుంటాయి. దుఃఖ సంద్రంలో ముంచేత్తే మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తుంటాయి. దరిద్రం తాండవిస్తూ మనల్ని నిరాశవాదమనే ఊబిలో నెట్టేస్తుంటాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఒకసారి అమ్మ నామాన్ని స్మరించడం, అమ్మ గుణాల్ని కీర్తించడం, అమ్మ రూపాని దర్శించడం, వల్ల ఎనలేని కష్టాలు అంతులేని అవంతరాలు అంతరించి పోతాయని మన దుఃఖాలు, దరిద్రం భయం, పోయేందుకు దుర్గామాత దేవుని స్తుతించాలని దేవి మహత్యం సూచిస్తుంది. అని దేవాలయ కమిటీ సభ్యులుదేవాలయ కమిటీ సభ్యులు గుండా వెంకటస్వామి అన్నారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు, యువతి యువకులు, ఆటపాటలతో, బొడ్డెమ్మలతో, కోలాటాలతో, డ్యాన్సులతో గ్రామ ప్రజలను అలరించి ఎంతగానో ఆనందోత్సవంలో వందలాదిమంది గ్రామ ప్రజలు ఆనందోత్సవంలో గడిపారు.



# క్రీడాకారులను సన్మానించిన కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 ( ప్రజా గొంతుక ) సెప్టెంబర్ 28 ఆదివారం జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ ఓపెన్ డిస్ట్రిక్ట్ కాంపిటీషన్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబరిచి మొదటి స్థానాన్ని సంపాదించిన పవర్ లిఫ్టర్స్ ను బాచుపల్లి కౌసల్య కాలనీలో కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వెంకట్ బాడీ ఫిట్నెస్ జిమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభావంతులను సన్మానించారు. ఈ పోటీలలో వెంకట్ బాడీ ఫిట్నెస్ జిమ్ మేనేజ్మెంట్ ఓనర్,కోచ్ అయిన సిహెచ్ వెంకటేష్ బెంచ్ ప్రెస్ అండ్ డెడ్ లిఫ్ట్ పోటీలలో 56 కేజీల కేటగిరీలో ప్రథమ స్థానాన్ని సంపాదిస్తే వారి శిష్యురాలైన జంగా నాగ వనజా దేవి 75 కేజీల కేటగిరీలో మొదటి స్థానాన్ని పొందారు.వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ డెడ్ లిఫ్ట్ అండ్ బెంచ్ ప్రెస్ విభాగాలకు ఎంపికయ్యారు.కౌసల్య కాలనీ నుండి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ విభాగాలకు ఎంపిక అయినందుకు వెంకట్,వనజలను కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అభినందిస్తూ సన్మానించారు.

# పాలమాకుల జంగయ్యకు సిపిఐ జాతీయ సమితిలో చోటు



శంషాబాద్‌లో ఘన సన్మానం ప్రజా గొంతుక.శంషాబాద్, సెప్టెంబర్ 30: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగర్‌లో జరిగాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్యను జాతీయ సమితి సభ్యునిగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. ఈ ఎన్నిక తర్వాత మొదటిసారిగా శంషాబాద్‌కు చేరుకున్న జంగయ్యను సోమవారం శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు, ఏఐటీయూసీ నాయకుడు గిలకరాజు తదితరులు పాల్గొన్నారు. కార్మిక, రైతు ఉద్యమాల్లో జంగయ్య సేవలను పలువురు కొనియాడారు.పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, “జంగయ్య ఎన్నిక సిపిఐ ఉద్యమానికి కొత్త ఊపిరి లభించినట్టుంది.తెలంగాణలో కార్మిక, రైతు సమస్యలపై జాతీయ స్థాయిలో గళమెత్తేందుకు ఈ ఎన్నిక దోహదం చేస్తుంది,” అని అన్నారు.ఆర్. యాదగిరి మాట్లాడుతూ, “రంగారెడ్డి జిల్లాలో జంగయ్య చేసిన కృషి అందరికీ ఆదర్శం. జాతీయ సమితిలో ఆయన ప్రాతినిధ్యం మా జిల్లాకు గర్వకారణం,” అని పేర్కొన్నారు.నర్రగిరి మాట్లాడుతూ, “శంషాబాద్ మండలంలో కార్మికుల హక్కుల కోసం జంగయ్య నిరంతరం పోరాడారు. ఆయన జాతీయ సమితిలో చేరడం మా ఉద్యమానికి బలం,” అని తెలిపారు.పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ, “ఈ గౌరవం నాకు లభించినందుకు పార్టీకి కృతజ్ఞతలు. కార్మికులు, రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రతిబింబించేందుకు నా వంతు కృషి చేస్తాను. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే నా లక్ష్యం,” అని అన్నారు.విశేషం: జంగయ్య ఎన్నిక తెలంగాణలో సిపిఐ బలోపేతానికి ఊతం ఇస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఆడపిల్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అవనియందు అద్భుతం ఆడపిల్ల
ఆడపిల్లల తల్లిదండ్రులు
అదృష్టం నిండిన అవధూతలు
ఆడ కూతురు అంటే...
కూడికలు తీసివేతలు కాదు సుమా...!
నీ వాకిట్లో పెరిగే తులసి మొక్క
ఆడ కూతురు అంటే దించుకోవలసిన బరువు కాదు
నీ... ఇంట్లో వెలసిన కల్పతరువు
ఆడ కూతురు అంటే...!
భద్రంగా చూడవలసిన గాజు బొమ్మ కాదు సుమా...!
నీ కడుపున పుట్టిన మరో" అమ్మ"!
ఆడ కూతురు అంటే కష్టాలకు కన్నీళ్లకు వీలునామా కాదు
కల్మషం లేని ప్రేమకు చిరునామా
ఆడ కూతురు ఉన్న ఏ ఇల్లు అయినా అవుతుంది
దేవతలు కొలువున్న "కోవెల "
"అందుకే నేనంటాను "
ఆడ బిడ్డకు జన్మనివ్వండి
ఇంకొకరికి జన్మనిస్తుంది
ఆడ బిడ్డకు బ్రతుకునివ్వండి
వేరొకరికి బ్రతుకుని ఇస్తుంది
ఆడబిడ్డను ఎదగనివ్వండి
మన ఇంటికే వెలుగునిస్తుంది
ఆడ బిడ్డను చదవనివ్వండి
మనకు సంస్కారం నేర్పుతుంది
అవనీయందు అద్భుతం ఆడపిల్ల
బత్తుల వెంకటేశ్వర్లు
గణేష్ నగర్
చర్ల
9346505167
చిత్రం: శ్రీ ఆడెపు ముత్యాలరావు

# బాల్యవివాహాల నిర్మూలన దిశగా భారత్: 69 తగ్గుదల




2030 నాటికి బాల్యవివాహ రహిత దేశంగా మలుస్తాం: అశ్రిత డైరెక్టర్ నాగరాజు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా గొంతుక) భారతదేశంలో బాల్యవివాహాల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు జస్టిస్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్సీ) విడుదల చేసిన తాజా నివేదిక వెల్లడించింది. 'టిప్పింగ్ పాయింట్ టు జీరో' నివేదిక ప్రకారం, బాలికల వివాహాలు 69%, బాలుర వివాహాలు 72% తగ్గాయి. అస్సాంలో 84%, మహారాష్ట్ర-బీహార్‌లో 70%, రాజస్థాన్‌లో 66%, కర్ణాటకలో 55% తగ్గుదల నమోదైనట్లు నివేదిక తెలిపింది.చట్టం, విద్య, అవగాహనతో లక్ష్య సాధనఈ సందర్భంగా జేఆర్సీ జాతీయ కన్వీనర్ రవికాంత్ మాట్లాడుతూ, "చట్టపరమైన చర్యలు, విద్యా అవకాశాలు, అవగాహన కార్యక్రమాల కలయికతో 2030 నాటికి భారత్‌ను బాల్యవివాహ రహిత దేశంగా మలుస్తాం," అని విశ్వాసం వ్యక్తం చేశారు.ఎన్జీవోల కీలక పాత్రఅశ్రిత హైదరాబాద్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, "బాల్యవివాహాల నిర్మూలనలో ఎన్జీవోలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గ్రామస్థాయి అవగాహన, పాఠశాలల్లో ప్రచారాలు, పంచాయతీ స్థాయిలో చైతన్య కార్యక్రమాలు ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లా పరిపాలన, పోలీసులతో సమన్వయంతో అనేక బాల్యవివాహాలను అడ్డుకున్నాం. ప్రతి చిన్నారికి చదువు, స్వతంత్ర జీవనం కల్పించడమే మా లక్ష్యం. 2030 నాటికి ఈ నేరాన్ని పూర్తిగా నిర్మూలించడంలో చట్టం, అవగాహన, విద్య కీలక సాధనాలుగా నిలుస్తాయి," అని పేర్కొన్నారు.పేదరికం, సంప్రదాయాలు ప్రధాన కారణాలునివేదిక ప్రకారం, పేదరికం (91%), బాలికల భద్రత (44%), సంప్రదాయాలు, నమ్మకాలు బాల్యవివాహాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 'బల్ వివాహ్ ముక్త్ భారత్' ప్రచారం 99% మందికి తెలిసినట్లు, ఎన్జీవోలు ఈ ప్రచారంలో చోదక శక్తిగా నిలిచాయని నివేదిక స్పష్టం చేసింది. విద్యా రంగంలో, 31% గ్రామాల్లో 6-18 ఏళ్ల బాలికలందరూ పాఠశాలకు హాజరవుతున్నారు. అయితే, బీహార్‌లో 9%, మహారాష్ట్రలో 51% బాలికలు మాత్రమే చదువుకుంటున్నారని, అసమానతలు కొనసాగుతున్నట్లు నివేదిక వెల్లడించింది.కఠిన చట్ట అమలు అవసరంబాల్యవివాహ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, తప్పనిసరి వివాహ నమోదు, 'బల్ వివాహ్ ముక్త్ భారత్' పోర్టల్ గురించి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని నివేదిక సూచించింది. అలాగే, జాతీయ స్థాయిలో 'బాల్యవివాహ వ్యతిరేక దినోత్సవం' ఏర్పాటు చేయాలని పేర్కొంది.

# కుల వివక్షత ను ఎండగడదాం నూతన సమాజాన్ని నిర్మిద్దాం.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సమస్త సంపాదన సృష్టించే శ్రామిక వర్గాలను కులాల వారిగా విభజించి కులాలను కాపాడుతున్న సనాతన ధర్మాన్ని, మనువాదాన్ని కుల వివక్షతను ఎండగడుతూ నూతన సమాజాన్ని నిర్మించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావులి పిలుపునిచ్చారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సత్యశోధకు సమాజ్ 153వ ఆవిర్భావ సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం కొత్తగూడెం రైటర్ బస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కామ్రేడ్ మోత్కూరి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరావు పాల్గొని ప్రసంగిస్తూ సనాతన ధర్మాన్ని మనువాదాన్ని అంటరానితనాన్ని కుల వివక్షతను ఆనాడే జ్యోతిరావు పూలే 1873లోని గ్రహించి సావిత్రిబాయి పూలే తోటి అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక గ్రామాలలో వాడలలో ప్రచారం నిర్వహించి విద్యాలయాలు స్థాపించి కుల నిర్మూలన అవగాహన ను పెంపొందించారని ఆయన అన్నారు ఎన్నో అవమానాలకు గురిచేసిన ఎంతోమంది ఎన్ని ఇబ్బందులు గురిపెట్టిన వారిద్దరు వారు అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం కృషి చేశారని వారు అన్నారు.ఈనాడు బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న హిందూ బాబాజలాన్ని ఆనాడే జ్యోతిరావు పూలే గ్రహించి చెప్పాడు నేడు బిజెపి ప్రభుత్వం విభజించు పాలించు అనే సూత్రంతోటి కులాలను విభజిస్తూ కొట్లాటలు పెట్టిస్తూ తన పబ్బం గడుపుకుంటుందని వారు అన్నారు.ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు అవుతున్న ఆధునిక యుగంలో అడుగుపెట్టిన గుండె తీసి గుండె మార్పిడి చేస్తూ ఆకాశంలో వ్యవసాయాన్ని పండించాలని మేధస్సు సాంకేతిక పరిజ్ఞానాన్ని కనుగొని అభివృద్ధి చెందుతున్నమని చెబుతున్న పాలకులు నేడు ఇంకా రెండు గ్లాసుల పద్ధతి రెండు ప్లేట్ల పద్ధతి కొనసాగిస్తున్నారని వారు అన్నారు.పర్మినెంట్ ఉద్యోగాలను తగ్గిస్తూ విద్యాలయాలను తగ్గిస్తూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా మహిళలపై జరుగుతున్న దాడులు ఆదివాసీలను అడవుల నుంచి వెళ్ళగొట్టడాన్ని కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రమదోపిడి చేస్తూ నూతన చట్టాలని తీసుకొస్తూ వీటికి వ్యతిరేకంగా ప్రశ్నించే వారిని వారి కోసం పోరాడే వారిని బూటక ఎన్కౌంటర్లు అక్రమ కేసులు జైల్లో నిర్బంధం చేస్తున్నారని వారు అన్నారు.భారతదేశ కుల వ్యవస్థలో కూరుకుపోయిందని చదువుకున్న యువకులు మేధావులు ప్రజలు కార్మికులు కర్షకులు అందరు కూడా కుల వివక్షతను విడనాడి కుల వ్యవస్థను నిర్మూలిస్తూ నూతన సమాజాన్ని నిర్మించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే ఉమర్,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య,ఏరియా కార్యదర్శి,యన్.సంజీవ్,జిల్లా నాయకులు మల్లికార్జున్ రావు, మారుతి రాఘవలు సంధ్య,లక్ష్మి,నరసింహ, రామకృష్ణ,కృష్ణ,కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బహదురుపల్లి లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి దుర్గమాత ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు దేవి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ప్రసాదించాలని ప్రార్థించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహదూరుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బండ నర్సింహా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణు కుమార్, కుమార్ యాదవ్, సాధు యాదవ్, శ్రవణ్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# శిశు మరణాల తగ్గింపుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 30/ కొత్తగూడెం: జిల్లాలోని ఎన్ఎస్‌సీయూ స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్) లో సంభవిస్తున్న నవజాత శిశు మరణాలను సింగిల్ డిజిట్‌కు తగ్గించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 30, 2025, మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఈ అంశంపై ప్రధానంగా చర్చించారు. శిశువు జన్మించిన మొదటి 28 రోజులలో సంభవించే మరణాలను గణనీయంగా తగ్గించడానికి తీసుకోవలసిన వ్యూహాలు మరియు ఆచరణీయ ప్రణాళికలపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. మరణాలకు గల కారణాలను విశ్లేషించి, నివారణ చర్యలను తక్షణమే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో పాల్గొన్న వారు:ఈ కీలక సమావేశంలో డా. జయలక్ష్మి (డీఎం హెచ్వో )డా. రామకృష్ణ (ఏ హెచ్. బి సి ఎం ), డా. రాధా మోహన్ ( జి జి హెచ్ మెడికల్ సూపరింటెండెంట్), డా. తేజశ్రీ పి ఓ. సిహెచ్ %డ% ఐ) డా. మధువరన్ ( పిఓ. ఎన్ సి డి) డా. పుల్లారెడ్డి ( పిఓ. ఏంటి ఈ ఎఫ్), డా. స్పందన ( పిఓ. మలేరియా), డా. వినోద్ ( పిఓ. ఎస్ ఎన్ సి యు) మరియు జి. నాగభూషణం (సిహెచ్ఓ) తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. శిశు సంరక్షణలో నాణ్యతను పెంచడం, ఎన్ఎస్‌సీయూ సేవలను మెరుగుపరచడం ద్వారా మరణాల రేటును తగ్గించాలని కలెక్టర్ ఆదేశించారు.



# స్వర్గస్తులైన తోటి క్లాసుమేట్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన మిత్రులు

తొగుట సెప్టెంబర్ 30 (ప్రజా గొంతుక )సిద్దిపేట జిల్లా తొగుట మండలం తొగుట గ్రామంలో 1991-92 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన మిత్రులు సెప్టెంబర్ నెలలో ఆకస్మిక మరణానికి గురైన వెంకట్ రావు పేట గ్రామస్థులు సిరిసిల్ల రాజేశం కుటుంబానికి,గతంలో భర్తను కోల్పోయిన మిత్రురాలు తొగుట గ్రామానికి చెందిన లక్ష్మి ల కుటుంబాలకు ఎంతో కొంత మొత్తాన్ని ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించుకున్న మిత్రబృందం ఒక్కొక్కరు కొంత కొంత మొత్తాన్ని సమకూర్చి 19 మంది కలిపి రెండు కుటుంబాలకు కొంత మొత్తాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. రాజేశం కుటుంబానికి భరోసా నిస్తూ పిల్లల చదువులు పూర్తి అయ్యాక ఉద్యోగాల విషయంలో తమకున్న పరిధిలో సహాయపడుతామని జేశారు.ఈ సహాయ కార్యక్రమానికి తోడ్పాటు అందించిన మిత్రులకు భాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి శ్రీరామ శర్మ, నాగరాజు, అతహర్ ( అత్తర్ ), రాంరెడ్డి, రాంచంద్రా రెడ్డి,రఘువర్ధన్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, విశ్వనాథ్, యెల్లాగౌడ్, ( రాము ), యెర్రం పెంటయ్య, నందనం శ్రీశైలం, గోపాల్ రెడ్డి, జిల్లా రమేష్, గంగా ప్రసాద్, నర్సింహా రెడ్డి, నజీరోద్దీన్, ఇస్మాయిల్, జే.నర్సింలు, సుతారి రమేష్ లు ఆర్థిక సహాయాన్ని అందించారు.

# సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రాధాకృష్ణ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మండలంలోని కోప్పోలు గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన బొంగరాల సతీష్ కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాటేపల్లి రాధాకృష్ణ (పంతులు) పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ నాయకుడు అయితగోని వెంకటేశం గౌడ్ ఉన్నారు



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం01 అక్టోబర్ 2025

## అమల్లోకి ఎన్నికల కోడ్ ప్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు




పెగపపల్లి మండలం సెప్టెంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ పార్టీల ప్లెక్సీలు, వాలు పోస్టర్లు, జెండాలను గోడపై అంటించిన ప్రచార పత్రాలను తొలగించాలని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంటనే రంగులోకి దిగారు మండలం పలు గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో మంగళవారం ప్లెక్సీలు వాలు పోస్టర్లు జెండాలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు

## ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణతప్పదు

ఆర్టీసీ డీఎం మురళి దుర్గాప్రసాద్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- “ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదనే వాస్తవాన్ని అందరూ గుర్తుంచుకోవాలి,” అని అచ్చంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళి దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం అచ్చంపేట ఆర్టీసీ డిపోలో పనిచేసిన జే.ఆర్. రెడ్డి, తిరుపతయ్య పదవీ విరమణ సందర్భంగా వీరికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ “జే.ఆర్. రెడ్డి ఆర్టీసీ లాభదాయక మార్గాల్లో నడవడానికి కృషి చేసి, ఉద్యోగ ధర్మాన్ని పాటించారు. స్థానిక గ్రామాల రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా శ్రమించారు,” అని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు జంబుల వెంకట్ రెడ్డి, కర్నాటి రామ్ రెడ్డి, నవీన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, పద్మమ్మ, స్వరాజ్యలక్ష్మి, హిమబిందు, మౌనిక, హిమవర్ష తదితరులు పాల్గొన్నారు.



## మానవసేవే మాధవసేవ సంధి మల్లారెడ్డి





జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్షాలకు రోడ్లు దెబ్బతినగా, కొన్ని ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమై ప్రయాణానికి ఇబ్బందికరంగా మా రాయి. ఎక్కువగా పెగడపల్లి నుండి కరీంనగర్ వెళ్ళే మధ్యలో నర్సింహునిపేట గ్రామం లో కొన్ని చోట్ల గ్రోడ్లు పూర్తిగా ధ్వంసంకాగా, ప్రయాణం నరకంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. గుంతల్లో పడి ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు ఉన్నాయి అది తెలుసుకున్న ఊరి పెద్ద కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి నర్సింహునిపేట గ్రామానికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చి సిమెంట్ ఇసక కంకర తీసుకుని వచ్చి గుంతలు పడ్డ దగ్గర రోడ్డు మరమత్తులు చేశారు ఇది చూసిన గ్రామ ప్రజలు మల్లారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

## ఎస్టి లు మాత్రమే ఉన్న చోట జనరల్ ఎందుకు?తడికల శివ కుమార్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం లో మంగళవారం ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం పార్టీ మండల నాయకులు కొండా కౌశిక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ చర్ల మండల పరిధిలోనీ పలు ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో ఎస్టీ గ్రామాలు ఉన్నాయని అలాంటి ప్రాంతాలలో స్థానిక ఎన్నికల్లో భాగంగా జనరల్ స్థానాలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. అన్ని కులాల వారు కలిసి ఉన్న ప్రాంతాలలో ఎస్టీ రిజర్వేషన్ ని ఎలా ఖరారు చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది కచ్చితంగా స్థానిక అధికారుల తప్పిదమేనని బహుజన సమాజ్ పార్టీ భావిస్తుందన్నారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ స్పందించాలని ఏ జనాభా ఎక్కువ ఉందో ఆ జనాభా కి ఆ రిజర్వేషన్ కేటాయించాలని ఆయన కలెక్టర్ గారిని డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక ఎన్నికల రిజర్వేషన్ నూ మరల తిరిగి రీ సర్వే నిరీహించి ఈ సమస్యను పరిష్కరించాలని అయన కలెక్టర్ నూ కోరారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు చెన్నం మోహన్, బాషా, గుర్రాల విజయ్, చెన్నం పవన్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



## 40 లక్షలతో అంబేద్కర్ భవనం పై నిర్మిస్తున్న మొదటి అంతస్తుపనులను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని , డా బిఆర్ అంబేద్కర్ భవన్ మొదటి అంతస్తు కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్(ఎస్ డీ ఎఫ్) ధ్వారా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమ (సి డీ పీ) నిధులతో సుమారు 40 లక్షల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించడం జరిగినది .అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ నందు పలు కమ్యూనిటీ హాల్స్ నిధులు మంజూరు చేయించడం జరిగినది. రానున్న రోజుల్లో మల్లాపూర్ కి మెరుగైన సౌకర్యం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ - హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, 5వ డివిజన్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసుదేవ గౌడ్, డా. బిఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె శంకర్, ప్రధాన కార్యదర్శి మెండ రఘువరన్, పర్వటీ నరేందర్, హనుమండ్ల విజయ్, జితేందర్, బాలచందర్, సందీప్, సాయి, శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



## స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి..నత్తి మల్లేష్ ముదిరాజ్

మనోహరాబాద్ 30 సెప్టెంబర్ త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లాపై గులాబీ జెండా ఎగురవేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాలని రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు,కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని,రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. పార్టీ బలోపేతం కోసం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం నుండి ఎంపీటీసీ,జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతుగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, భాషబోయిన చంద్రశేఖర్,అసెంబ్లీ కన్వినర్ సాయి బాబా,మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి,ప్రభాకర్ గౌడ్,పురం మహేష్,ఆంజనేయులు ముదిరాజ్,వేణుగోపాల్ రెడ్డి,కుమ్మరి నాగరాజు,కొత్తూరు మల్లేష్ ముదిరాజ్,ఎర్రోళ్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం రోజు పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో ప్రతిష్టించిన శ్రీ దుర్గాదేవి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో పర్సని ఇంచార్జి చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సిఐ మన్మధ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్ గుప్తా, ఎస్సై యాదగిరి, ప్రముఖులు అయ్యాడకు ప్రతాపరెడ్డి,ఢిల్లీ శంకర్ రెడ్డి, సోమవరపు సత్తయ్య, మొగుదాల రమేష్ ,తిరందాసు జగన్నాథం, దాచేపల్లి విజయ్ కుమార్, బాల్యం వెంకటాచలపతి, కర్నాటి శ్యాంప్రసాద్, ఉత్సవ ప్రతినిధులు ముత్యాల హన్మంత రెడ్డి, రవ్వ విజయ్ కుమార్, సందగళ్ళ నాగరాజు ,తాడూరి పరమేష్, బొడిగె బాలకృష్ణ ,జక్కార్థి శేఖర్, తాడూరి వెంకటేష్, చింతల తిరుమలరెడ్డి, తొర్పునూరు పరమేష్ ,బాలగోని గణేష్, గజం ఆనంద్ ,చెరుకు లింగస్వామి, నలపరాజు శేఖర్, వర్గాల రాము, కామి శెట్టి మని తేజ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు



ప్రజా గొంతుక వర్ధన్నపేట వర్ధన్నపేట మండలంలో ఇల్లంద గ్రామంలో మృతి చెందిన శంకరపల్లి రాణి కుటుంబ సభ్యులకు 96-97 వ పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు 10,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారుఅనంతరం మృతురాలు రాణి కుటుంబ సభ్యులతో తనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారుఈ కార్యక్రమం లో కుల సంఘం ప్రతినిధులు గ్రామస్థులు కొండ ఉపయోగం రాణి స్నేహితులు కళ్యాణి రమాదేవి వెంకటేశం అనిల్ వేణు భాస్కర్ వెంకటేష్ శ్రీధర్ రాజు రమేష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## విజయదశమి శుభాకాంక్షలు పిసి తిరుపతి రెడ్డి



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని గొల్లపెల్లి మండల రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు పిసి తిరుపతి రెడ్డి ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మంగళవారం రోజున ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:30నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా బస్టాండ్ ప్రాంగణంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి దంపతులు మరియు ఫ్రెండ్స్ యూత్ కమిటీ చవ్వాకుల రాజు, వడ్డే సతీష్ రెడ్డి, గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, వర్గాల సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, ప్రభాకర్, నవీన్, సైదులు, క్రాంతి ,వంశీ, తదితరులు పాల్గొన్నారు

## చిలుకనగర్ డివిజన్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు .కొండ్ర రాములు



ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ డివిజన్ కు చెందిన మాల సంక్షేమ సంఘం సీనియర్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు, పెయింటర్ యూనియన్ అధ్యక్షులు కోండ్ర రాములు చిలకనగర్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేచేయడం జరిగినది. అనంతరం కొండ్ర రాములు మాట్లాడుతూ విజయదశమి సందర్భంగాప్రతి ఒక్కరి జీవితాల్లో అద్భుతమైన విజయాన్ని పొంది ఆ దుర్గామాత కృపా కటాక్షాలు మీ అందరి పైన ఉండాలని ముందు ముందు మీరు జీవితంలో ఉన్నంతగా ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# పంచాయతీ నిధులు సర్పంచ్ హాయంలో గోల్ మాల్





ప్రజా గొంతుక న్యూస్ / చిన్నంబావి మండలం / అక్టోబర్ 01 :చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామ పంచాయతీ, గ్రామ పంచాయతీ నిధులను అడ్వాన్స్ రూపంలో తీసుకున్న అప్పటి సర్పంచ్, సర్పంచ్ పదవి అయి పోయి రెండేళ్ల అవుతున్న అడ్వాన్స్ నిధులు జమ ఎక్కడ రూ,4,29,299/- లు ఇప్పటి వరకు జమ చేయని గ్రామ మాజీ సర్పంచ్, చిన్నమారుర్ గ్రామ పంచాయతీ ప్రజలు ఎంపీడీవో రామస్వామికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చిన్నమారుర్ గ్రామ పంచాయతీకి 2019 సంవత్సరము నుంచి 2023 సంవత్సరం వరకు సర్పంచ్ పదవిలో ఉన్న గిరెడ్డి జ్యోతి తిరుమల రెడ్డి చిన్నమారుర్ గ్రామ అభివృద్ధి కొరకు వచ్చిన నిధులు సి ఎఫ్ సి, ఎస్ ఎఫ్ సి, జి పి నిధులను గ్రామ అభివృద్ధి వివిధ రకాలుగా గ్రామంలో ఉన్న సమస్యలు మరియు పనుల కొరకు ఖర్చు పెట్టకుండా ఆ నిధులను వివిధ నిర్మాణాల కొరకు, సెగ్రికేషన్స్ షెడ్డు, డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణం, స్మశాన వాటిక నిర్మాణాల కొరకు అడ్వాన్స్ రూపంలో తీసుకొని నిర్మాణాలు చేయడం జరిగింది. ఈ డబ్బులను తిరిగి సర్పంచ్ పదవి కాలం అయి పోయి రెండేళ్లు అవుతున్న గ్రామ పంచాయతీ అకౌంట్ కు జమ చేయలేదు అప్పటి సర్పంచు, ప్రస్తుతం మాజీ సర్పంచ్ గిరెడ్డి జ్యోతి తిరుమల రెడ్డి. ఈ విషయంపై మండల ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ సెక్రెటరీ, అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ నిధులను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తీసుకోవడం జరిగింది అని ఆడిట్ అధికారులు స్పష్టంగా ఆడిట్ రిపోర్టులో నమోదు చేయడం జరిగింది. తక్షణమే మండల అధికారులు స్పందించి ఈ డబ్బులను రికవరీ చేయించి గ్రామ పంచాయతీ అకౌంట్ కు జమ చేయించాలని గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులను గ్రామ ప్రజలందరం కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయుడు, మాజీ ఉపసర్పంచ్ బాలపీరు, గుడెపు శివారెడ్డి, గుండా వెంకటస్వామి, మద్దెల కృష్ణయ్య, కేత పోగు బుడ్డయ్య, బీమ్ పోగు తిరుమలేష్, మద్దూరి రామకృష్ణ, మద్దూరి రాజు, గుంపు నాగశేషులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దసరా సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే ఔదార్యం

పారిశుద్ధ్య కార్మికులకు రూ.2 వేల నజరానా సొంత ఖర్చుతో 140 మందికి రూ.2.80 లక్షలు అందజేత సమాజ సేవకులకు కృతజ్ఞతలు తెలిపిన వీర్లపల్లి శంకర్మన సాక్షి గొంతుక.షాద్‌నగర్, సెప్టెంబర్ 30: సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులకు దసరా సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రబాలిక పరిధిలోని 140 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున, మొత్తం రూ.2.80 లక్షల నగదును సొంత ఖర్చుతో అందజేశారు. మంగళవారం పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతాభివందనం తెలిపారు.ప్రతి రోజూ వీధుల్లోకి బయలుదేరి, తెల్లవారుజామున దుర్గంధ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని, ఆరోగ్యాన్ని అందించే పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పారిశుద్ధ్య కార్మికులు లేకుంటే సమాజ ఆరోగ్యం తీవ్రమైన సంక్షోభంలో పడి ఉండేది. ముఖ్యంగా కరోనా సమయంలో వారి అవిశ్రాంత సేవలు అనేక ప్రాణాలను కాపాడాయి. వారి కృషి అమూల్యమైనది. అలాంటి సమాజ సేవకులను గౌరవించడం, ఆదుకోవడం మనందరి బాధ్యత," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ సునీత, కాంగ్రెస్ నాయకులు, ఇతర అధికారులు పాల్గొని, పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. ఎమ్మెల్యే ఈ చొరవ ద్వారా సమాజంలోని కీలక వర్గమైన పారిశుద్ధ్య కార్మికులకు గుర్తింపు, ప్రోత్సాహం అందించారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి.అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్.



ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సోమవారం రోజున రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నలుగురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఆర్ శ్రీహరి ఆర్ ఎస్ ఐ, బి భాస్కర్ ఏ ఎస్ ఐ, కె. రమేష్ ఏ ఆర్ ఎస్ ఐ, సిహెచ్. లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రీమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగిందనీ తెలియజేశారు.ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ, గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు పంపించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్ , ఐ టీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాళీఘాట్ దుర్గామాత.. అమ్మవారి సన్నిధిలో.. బతుకమ్మ ధూంధాం కార్యక్రమం ఏర్పాటు చేసిన బురుగుల నవీన్ కుమార్

పోడ చెట్టు దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన నవీన్ కుమార్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్, మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కాళీఘాట్ దుర్గ మాత అమ్మవారి వద్ద బతుకమ్మ దుంధాం కార్యక్రమం మరియు బొడ్రాయి పోడ చెట్టు దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు.. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని.. కోరుతూ.. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

# ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్.

అందరికీ సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 30.రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ సండే మార్కెట్ ఆవరణంలో పెద్ద ఎత్తున హంగు ఆర్భాటాలతో కూడిన ఏర్పాట్లను చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళామణులు హాజరై బతుకమ్మ జరుపుకుని,బతుకమ్మ ఆడుకుని ఎంతో సంతోషంగా గడిపారు.ఎన్నడూ లేని విధంగా బతుకమ్మ పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు.అలాగే పలువురు జడ్జి లు ఎంతోగానో పరిశీలించి,పలు ఉత్తమైన బతుకమ్మ లను ఎంపిక చెయ్యడం జరిగింది.అందులో మొదటి బహుమతిగా 20,000/- రూపాయిల గెలుచుకున్నది ఊరెళ్ల లక్ష్మి, రెండవ బహుమతిగా 15,000/- రూపాయిల గెలుచుకున్నది విజయలక్ష్మి, మూడవ బహుమతిగా 10,000/- రూపాయిలు గెలుచుకున్నది రాములమ్మ, అలాగే ఐదు పట్టు చీరలు కన్సోలేషన్ ప్రైజెస్ గా పలు బతుకమ్మలకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పలువురు ముఖ్య నాయకులు పాల్గొని ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు.








# పాశం నరసింహారావుకి దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. ఘనంగా సన్మానించిన జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

జర్నలిస్ట్ చిక్కిరి.శ్రీకాంత్ అమ్మవారి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. అంబేద్కర్ కాలనీలోని.. దుర్గామాత అమ్మవారికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు.. రావడంతో ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో పలువురు నాయకులు.. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది





# దసరా పండుగ సందర్భంగా ఆశా వర్కర్లకు పూజారులకు దుస్తులు పంపిణీ చేసిన మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 30 పటాన్చెరువు డివిజన్ పరిధిలో నిత్యం క్షమిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు అలాగే భక్తుడికి దేవుడికి మధ్య వారధిగా నిలుస్తూ నిరంతరం సేవలందిస్తున్న పూజారులకు దసరా పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్ ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల పౌష్టికాహార లోపం లేకుండా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను ఆశా వర్కర్లు నిత్యం చేరవేస్తున్నారు అదే విధంగా పూజారులు తమ కుటుంబంతో కలసి దేవుడి సేవలో జీవితాన్ని అంకితం చేస్తున్నారు వీరందరికీ దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులు అందజేయడం ఆనందంగా ఉంది అని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన కొండ జయందర్ కు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరి అయినదని దేవలమ్మ నాగవరం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య తెలిపారు.మంగళ వారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వారి కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి,మాజీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్,సురుగు శ్రీనువాస్, రామాలయ ఛైర్మన్ పన్నాల రాజు రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి బొంగు సాయి,మాజీ అధ్యక్షులు రాసాల జంగయ్య,మాజీ వార్డ్ మెంబర్ బొమ్మ లింగస్వామి,అత్తాపురం వెంకట్ రెడ్డి,రావుల శ్రీశైలం,చీమర్ల ఐలయ్య,సుర్కంటి సురేందర్ రెడ్డి,వర్కాల దానయ్య బొమ్మ రాములు,కొయిగూర బిక్షం,మద్దెల నరసింహా,బొమ్మ అనిల్ కుమార్,హైదర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎస్పి జిల్లా ఇన్చార్జిగా కొండమీది నర్సింహ రావు




ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా నూతన ఇంచార్జిగా హుజూర్ నగర్ మండలం మాధవరాయని గూడెం గ్రామానికి చెందిన కొండమీది నర్సింహ రావు నియమితులయ్యారు.బహుజన సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ అతార్ సింగ్ మాజీ ఎమ్మెల్సీ యూపీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ సురేష్ ఆదేశాల మేరకు స్టేట్ కోఆర్డినేటర్లు బాలయ్య, దాగిల్ల దయానందరావు, నిషాని రామచందర్, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఈ నియామకాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ మహనీయుల సిద్ధాంతాలని వారి ఆశయాలని ఆచరణాత్మకంగా ముందుకు తీసుకెళ్తూ సూర్యాపేట జిల్లాలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేస్తానని బహుజనుల ఆకాంక్ష బహుజన రాజ్యమేనని బహుజన రాజ్యం వచ్చే వరకు గ్రామ గ్రామాన బహుజన సమాజ్ పార్టీ నిర్మాణంతోపాటు అతి కొద్ది కాలంలోనే జరగబోయే స్థానిక ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అత్యధికంగా ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచులను గెలిపించుకోవడానికి కృషి చేస్తానని అదేవిధంగా నాయి ఎన్నికకు సహకరించిన నాయకులందరికీ మరియు నా శ్రేయోభిలాషులకి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 30)సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ రెండవ లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల 17వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.గత 17 సంవత్సరాలుగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, మానస్ స్వర్ణసింగ్, గంజి సంతోష్ కుమార్, గోరుగంటి దామోదర్ రావు, బెక్కం వెంకటేశ్వర్లు, వంగవీటి మధుసూదన్, పత్తేపురం లింగయ్య, మేరుగు హేమలత, సునీత, కళమ్మ, లక్ష్మి, జానకి, రేణుక, పద్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు





వెంకటాపురం సెప్టెంబర్ (30) ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ, వెంగళరావు పేట గ్రామంలో, వేల్పుల సమ్మయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్ గారు, మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు సాధన పెల్లి శ్రీనివాసు,గారు పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మీ కుటుంబానికి మేము ఎప్పుడూ అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాంకుమార్, శెట్టిపల్లి రమేష్, చిట్యాల సాగర్,చంద్రగిరి సాగర్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి.జితేష్ వి.పాటిల్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి మరియు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా మరియు గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని,పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు.జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామపంచాయతీలలోనిర్వహించబడను అని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు,ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది.ఎన్నికల సమయంలో అధికారులు,సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓ.లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం.పి.ఓ.లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహా గౌరీ దేవి రూపంలో దుర్గమ్మ





అమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మా,ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు

ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 30)అమ్మల గన్నా అమ్మ మూడుపూటల మూలపుటమ్మ సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిదవ రోజైనమంగళవారం అష్టమిని పురస్కరించుకొని శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవి మహా గౌరీ (ఎరుపు రంగు పట్టు వస్త్రాలతో) శ్రీ దుర్గా దేవి అవతారంలో దగడగలడుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రాజగోపురం లోఉత్సవ విగ్రహాన్ని సైతం మహా గౌరీ దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ విగ్రహాన్ని మహా గౌరీ (శ్రీ దుర్గా దేవి) ఎరుపు రంగు పట్టు వస్త్రాలతో అలంకరించి గణపతి పూజతో ప్రత్యేక పూజలు నిర్వహించగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ కార్యదర్శి , మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేకపూజలలో పాల్గొని మహా గౌరీ రూపం లో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ముందుగా రాజగోపురం ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని గోకుల్ షెడ్ లో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని మహా గౌరీ దేవి రూపంలో దర్శనమిచ్చిన వన దుర్గ భవాని మాత ను దర్శించుకుని తరించిపోయారు. భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పద్మా, శేరీ సుభాష్ రెడ్డి .......రాష్ట్రంలో ఎల్లప్పుడూ వర్షాలు బాగా పడుతూ పంటలు సమృద్ధిగా పండి రాష్ట్రము రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వెల్లడించారు. దుర్గామాత కరుణ కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు వారు తెలిపారు.వారి వెంట పాపన్నపేట సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కుమ్మరి జగన్, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రావు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,గంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రఘు, మనోహర్ ,మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా దుర్గా దేవి తెప్పోత్సవం





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి 9వ అవతారం సందర్భంగా గ్రామ శివారులో గల చెరువులో కన్నులపండువగా తెప్పోత్సావాన్ని నిర్వహించారు. అనంతరం మండపంలో భక్తి శ్రద్ధలతో వేద పండితులు మునుగోటి కౌశిక్ శర్మ ఉపేంద్ర శర్మ చండియాగం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు స్వాములు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## దుర్గమాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 30)సూర్యాపేట: జగన్మాత దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై



ఉండాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని డి మార్ట్ సమీపంలోని శ్రీనివాస కాలనీలో సూర్యసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన అమ్మ వారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు నియమనిష్ఠలతో జరుపుకునే దేవీ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫారుఖ్, మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, నాయకులు కరుణాకర్ రెడ్డి, బూర రాములు,మురళీ, మహేష్, రాజేష్,సందీప్, నాగేశ్వరరావు, పృథ్వి, నాగయ్య, సతీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక

## పూజలు నిర్వహించిన జర్నలిస్ట్ దంపతులు

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జర్నలిస్ట్ చిక్కిరి. పూజ శ్రీకాంత్ పూజా కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులను సన్మానించిన శ్రీకాంత్ చిన్నారులకు పాదపూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో.. ఉన్నప్పుడు పూజ చేసిన వారికి మరియు ఈ యొక్క పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సరస్వతి దేవి.. ప్రతి ఒక్కరికి జ్ఞానాన్ని అందజేయాలని.. ప్రత్యేకంగా మా యొక్క కుమారులు.. ముగ్గురు అమ్మవారి దీక్షను తీసుకోవడం జరిగింది అందుకే పిల్లల పట్ల అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మరియు ఈ యొక్క పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరి పైన అమ్మవారి ఆశీస్సులు ఉండాలని.. అలాగే చిన్నారులకు.. ప్రత్యేకించి పాదపూజలు నిర్వహించడం మరియు నన్ను గౌరవించి వివిధ పార్టీ నాయకులు ఈ యొక్క పూజ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ.. గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరికి ఆ చదువుల తల్లి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్నారులు.. యువకులు.. వివిధ పార్టీ నాయకులు.. యువజన సంఘ నాయకులు.. పాల్గొనడం జరిగింది అని చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు




# ఎన్నికల్లో సిపిఎం తో కలిసి వచ్చే శక్తులతో కలుపుకు పోతాము

నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్యప్రజా గొంతుక సెప్టెంబర్ 30 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి:స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటుతామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటుతామని అన్నారు.ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికలలో సిపిఎంతో కలిసొచ్చే శక్తులతో కలిసి పని చేస్తామని లేదా ఒంటరిగైన ఎన్నికల బరిలోకి దిగుతామని అన్నారు.నిరంతరం ప్రజా సమస్యలపై కొట్లాడే పార్టీ ఏదైనా ఉంది అంటే ఎర్ర జెండా సిపిఎం పార్టీ మాత్రమే అన్నారు.సిపిఎం పార్టీ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారాని కి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు.సిపిఎం పోరాటం ఫలితంగా పోడు భూములకు పట్టాలు,ఇండ్లు ఇండ్ల స్థలాలు సాధించిన ఘనత సిపిఎం పార్టీకే దక్కుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పోడియం వెంకటేశ్వర్లు,వూకంటి రవికుమార్,మాలోతు రావూజా,నిమ్మల మధు మరియు పాయం అమల తదితరులు పాల్గొన్నారు.








# సంస్థాన్ పాపన్నపేటలో అంబరానంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 30)మండల కేంద్రమైన పాపన్నపేటలో సద్దుల బతుకమ్మ సందర్భంగా వాడవాడలా, పాతూర్ హనుమాన్ మందిరం వద్ద, నీలాగయిన్, కుమ్మరి గైన్, దుర్గమ్మ గైన్,ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగ అని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని స్థానిక మహిళలు అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి పూజిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉందని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రాత్మక చిహ్నమని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి ప్రాచుర్యం పొందుతున్నదని స్థానిక మహిళలు తెలిపారు. చిన్న పెద్ద అందరితో కలిసి బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందంగా ఉందని, స్థానిక మహిళలు పండుగ వాతావరణాన్ని పంచుకోవడం గర్వకారణమని స్థానిక మహిళలు అన్నారు, బతుకమ్మ తదనంతరం రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

కుల్కచర్ల,ఎస్ఐ.రమేష్ కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో మంగళవారం సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నగర్ లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:స్థానిక 14 వ వార్డు అంబేద్కర్ నగర్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.ఆడబిడ్డలు తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలిచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు గౌరమ్మ ఉయ్యాలో...అంటూ మొదలుపెట్టి పోయిరా గౌరమ్మ పోయి రావమ్మా అంటూ, గౌరమ్మను కొలిచికి గంగమ్మ ఒడికి చేర్చినారు.వీడ్కోలు పలికి తొమ్మిది రోజులపాటు గౌరమ్మను కొలిచి సోమవారం సాగనంపారు సద్దుల బతుకమ్మ పురస్కారాల సందర్భంగా జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి సుజాత కు చీరే, 3000 రూపాయల చెక్కు,రెండవ బహుమతి వనితకు చీరే,2000 రూపాయల చెక్కు,మూడవ బహుమతి సుమలత కు చీరే 1000 రూపాయల చెక్కు, నాలుగో బహుమతి అజితకు చీరే,ఐదో బహుమతి కల కు చీరే అందజేసినారు.ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర్,శ్రీధర్,సురేందర్, మల్లేశం,వాసు,సత్తిరెడ్డి, చందు,నల్ల ఆంజనేయులు, రాజు,భాగ్యలక్ష్మి,రజిని, సమ్మక్క పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:కులం,మతం,ప్రాంతం,జాతి, రంగు అనే తారతమ్యాలు లేకుండా రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ మానవీయ కోణంలో మానవత్వంతో సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని సేవలందించే బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్... చేయి విరిగి బాధపడుతున్న నిరుపేద విద్యార్థినికి చిరు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచింది. వివరాల్లోకి వెళితే దుమ్ముగూడెం మండలం,గౌరారం పంచాయతీ పరిధిలో గల తాటివారి గూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కుంజా లక్ష్మయ్య (లేటు) కనకమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు వీరిలో నడిపి అమ్మాయి సవిక్య (11) గౌరారం ఆశ్రమ పాఠశాలలో 7 వ తరగతి చదువుతుంది.దసరా సెలవులకు గాను ఇంటికి వెళ్ళి ఆడుకుంటున్న క్రమంలో చెట్టు మీద నుండి క్రింద పడింది. దాని కారణంగా కుడి చెయ్యి విరిగింది.మెరుగైన వైద్యం చేయించుకోవడానికి తమ వద్ద డబ్బులు లేవు.తండ్రి చిన్న తనంలోనే చనిపోయాడు.తల్లి కనకమ్మ కూలీనాలీ చేసి పిల్లల్ని పోషిస్తూ చదివిస్తుంది. ఈ పాప వైద్యానికి సాయం అవసరమని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు సోడె శ్రీనివాసరావు స్థానికంగా గల బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. బిఎల్ఎఫ్ నిర్వాహకులు పూర్తి వాస్తవాలు తెలుసుకుని వారింటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి మెడికల్ ఖర్చుల కోసం గౌరవ సభ్యులందరి తరపున 2000/-రూ చిరు ఆర్థిక సాయం అందించడం జరిగింది.పాఠశాల సిబ్బంది కూడా ఈ రెండు రోజుల్లో సాయం చేయడం జరుగుతుంది.సాయం పొందిన కుటుంబం బిఎల్ఎఫ్ గౌరవ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ సభ్యుడు శీలం సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాయం చేసే గుణాన్ని అలవర్చుకొని సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ (బిఎల్ఎఫ్) గౌరవ సభ్యులు శీలం సంతోష్,తాటి ప్రవీణ్,మడకం సంతోష్,తుర్రం లోహిత్, శ్యామల రిషి,చరణ్,సోడె సందీప్,పాండురాజు,కణితి సమీర్,గౌరారం గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నవరాత్రుల సందర్భంగా అన్న ప్రసాద వితరణ.





ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు జై భవాని దుర్గా నవరాత్రుల సందర్భంగా భక్త మార్కండేయ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దుర్గా మాత అవతారంతో పూజించి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వలస నీలయ్య, వల్స భాస్కర్, నల్ల శంకరయ్య, కిషన్, వడ్నాలరమేష్, ఎలగంఅంజయ్య, వెళదాంశ్రీనివాస్, చొప్పరి సదయ్య, సదానందం, ఆగండ్ల శ్రీనివాస్, సునీల్ భవాని, చీకట్ల నవీన్ భవాని, మరియు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని వీక్షించి అమ్మ కృపకు పాత్రులు అవుతారని వారికి వారి కుటుంబాలకు అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని దేవాలయ కమిటీ కోరారు.

# ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాలలో దుర్గాదేవి మహా గౌరీ అవతారంలో పూజిస్తారని,అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం జరిగింది.అంగడి బజార్ హిందు ఉత్సవ కమిటీ శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ దుర్గాదేవి మాత పూజలో కుటుంబ సభ్యులు అందరూ ఊరు అంతా బాగుండాలని ఆ దుర్గ మాత ఆశీస్సులు అందరిపై చల్లగా చూడాలని మనసారా కోరుకుంటూ ఈ యొక్క పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందు ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.



# ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణంలో 14వ వార్డ్ అంబేద్కర్ నగర్ లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా ఆదివార%శీ% రోజున జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ దంపతులు మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి 5 వేల రూపాయలు అందజేశారు.ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న వార్డు మాజీ కౌన్సిలర్ స్వరూప,మాజీ కౌన్సిలర్ పా%శీ%డు,నవీన్ మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో చేరుకొని అమ్మవారిని మొక్కుకొని ధూప నైవేద్యాలు స్వీకరించినారు.ఈ కార్యక్రమం శ్రీనివాస్ దేవిక దంపతులు,ఆదర్శ యూత్ సభ్యులు బొపిచేటి శ్రీనివాస్,వెంకటేష్,బిక్షపతి, అశోక్,భానుచందర్ రెడ్డి, కిరణ్,సాయి కృష్ణ,రాజు,మహేష్,చందు, మనీ,భాస్కర్,సతీష్, వెంకటేష్ ,అఖిల్,అనిల్, రాకేష్,కార్తీక్,సతీష్ కార్తీక్,భరత్,అనిల్,మధు రాజు,శ్రీకాంత్,శివ,వర్ధన్,కృష్ణ చైతన్య,నందగోపాల్,సాదిక్ శివకుమార్,అజయ్,యశ్వంత్ అర్జున్ పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ముఖ్య సమావేశం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:)రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు జెడ్పిటిసి,ఎంపిటిసి మరియు గ్రామపంచాయతీ ఎన్నికలపై కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆల్ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.కలెక్టర్ నారాయణరెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు,అధికారులు హాజరయ్యారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం01 అక్టోబర్ 2025




## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపు చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల మండల కమిటీ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో నీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను పార్టీ మండల నాయకత్వం శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు ప్రజలు అత్యధిక స్థానాలను గెలిపించాలని మండల ప్రజలను కోరుతున్నారు గత 100 సంవత్సరాలు కలిగిన ఎర్ర జెండా చరిత్ర ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలను నిర్వహించి ఐదు సంవత్సరాలు ఎంపీపీగా 25 సంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్ గా నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ కు ఉన్నదని అమరజీవి కందాల రంగారెడ్డి నాయకత్వం నా చౌటుప్పల్ మండలంలో పార్టీని బలోపేతం చేసిన కందాల రంగారెడ్డి స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకుపోవాలని సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కృష్ణారెడ్డి ప్రజలను కోరుతున్నారు . ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు చేరిక సంజీవరెడ్డి తడక మోహన్ చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్ ఆదిమూలం నందీశ్వర్ పల్లె మధు కృష్ణ పొట్ట శ్రీనివాస్ బోదాస్ వెంకటేష్, జక్కిడి దేవేందర్ రెడ్డి కొండే శ్రీశైలం ఎల్లమల్ల సంజీవ మీసాల శీను కొంతం సుశీల చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్‌నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా మౌనిక రాణి అశోక్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన తుప్పలి మోనిక రాణి అశోక్ కుమార్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో సత్తా చాటి మేడ్చల్ జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో ఆఫీసర్గా ఎన్నికయి పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మారుమూల ప్రాంతమైన కులకచర్ల గ్రామానికి చెందిన తుప్పలి మోనిక రాణి అశోక్ కుమార్ కష్టపడి జీవితంలో ఉన్నత ఉద్యోగం సాధించడం పట్ల కుల్కచర్ల గ్రామ యువజన సంఘాల సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,అభినందనలు తెలిపారు.

## హాలియా వాగు బ్రిడ్జిపై గుంతలు



ఇబ్బంది పడుతున్న వాహనదారులు నల్గొండ జిల్లా ప్రతినిధి/ సెప్టెంబర్:30నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలో వాగుపైన ఉన్న బ్రిడ్జి పైన గుంతలు ఇబ్బంది పడుతున్న వాహనదారులు రోజు వెళ్లేవారికి అలవాటు కానీ కొత్త వారికి గుంతల దగ్గరికి వచ్చేసరికి కూడా కనపడక చాలా మంది ప్రమాదాల బారిన పడ్డారు వర్షాభావ పరిస్థితుల్లో గుంతలలో వర్షం నీరు చేరి గుంత ఎక్కడ ఉందో కనపడని వైనం ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## దేవలమ్మ నాగవరం లో బతుకమ్మ వేడుకలు





చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం లో తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మంగళ వారం మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో! బంగారు బతుకమ్మ ఉయ్యాలో!అంటూ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద,శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయ వద్ద మరియు భవాని దేవాలయం వద్ద మహిళలు ఆట,పాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి. గులాబీ పువ్వులతో బతుకమ్మలను పేర్చారు.అనంతరం మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు ఏర్పాట్లు చేశారు.సాయంత్రం బతుకమ్మ గద్దెవద్ద ముగ్గులు వేసి బతుకమ్మలు పెట్టి,ఏర్పాటు చేసిన డీజే సౌండ్ పాటలకు అనుగుణంగా మహిళలు ఆటలు ఆడారు.మహిళలు అందరు కలిసి బతుకమ్మలకు పూజలు నిర్వహించి అనంతరం బతుకమ్మలను దేవలమ్మ చెరువులో నిమజ్జనం చేశారు.మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా : తిలక్ వర్మ




శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాగొంతుక) : ఆసియా కప్ గెలవడం దూకుడుగా ఉన్న ప్రత్యర్థి జట్టుకు "ఉత్తమ సమాధానం" అని మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ అన్నారు. హైదరాబాద్ శేరిలింగంపల్లి లోని "లెగాల క్రికెట్ అకాడమీ" ని సందర్శించాడు. ఈ సందర్భంగా తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ..టైటిల్ పోరులో తన మ్యాచ్ గెలిచే హాఫ్ సెంచరీలో పాకిస్తాన్ ఆటగాళ్ల ఒత్తిడి మరియు మాటలతో రెచ్చగొట్టారని అవన్నీ తట్టుకొని నిలబడ్డాం అని వెల్లడించారు. ప్రారంభంలో కొంత ఒత్తిడి భయాలు ఉన్నా.. కానీ నేను నా దేశాన్ని అన్నింటికంటే ముందు ఉంచాను మరియు దేశం కోసం మ్యాచ్ గెలవాలని కోరుకున్నాను. ఆ సమయంలో నేను ఒత్తిడికి లొంగిపోతే నన్ను, 140 కోట్ల మంది దేశ ప్రజలను నిరాశపరుస్తానని నాకు తెలుసు అని తిలక్ అన్నాడు. ఈ గెలుపును సైనికులకు అంకితం చేస్తున్నాం అని తెలిపారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్, ఎఫ్ సిఐ, టిఎన్ నగర్ కాలనీలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగను అన్ని అన్నారు. మహిళలు, యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు, నూతన వస్త్రాలతో సాంప్రదాయబద్ధంగా తయారై తెలంగాణ ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. తీరొక్క పూలు, బంతి పూలతో సద్దుల బతుకమ్మను తయారు చేసి ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. తరతరాలుగా ఆడపడుచులు బతుకమ్మ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఆనందంగా ఆడుకునే పండుగ. తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన పండుగ బతుకమ్మ అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, డివిజన్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖాజా, ఎఫ్సీఐ, టి ఎన్ నగర్ కాలనీ వాసులు చంద్రకళ, లక్ష్మీ, భవాని, శిరీష, లావణ్య, రేఖ, పద్మ, ఉమాకిషన్ శారద, చంద్రమౌళి, ఉదయ్, మహేందర్, సుభాష్, కిషోర్, ప్రగతి ఎనక్లేవ్ కాలనీ అధ్యక్షులు రాంప్రభు, కాలనీ వాసులు, హేమ చౌదరి, రాజేంద్ర ప్రసాద్, చిరంజీవి, మోహన్, సుమన్, రాజు, శంషుద్దీన్ నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



## మాదాపూర్ లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాగొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధి గోకుల్ ప్లాట్స్ కాలనీలో దసరా పర్వదినం పురస్కరించుకుని మంగళవారం శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాగొంతుక) : శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు దుర్గామాత మండపాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గా దేవి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం 106 డివిజన్ పాపిరెడ్డి కాలనీ చందానగర్ రైల్వే స్టేషన్ జై దుర్గ భవాని కమిటీ, తారనగర్ సూర్యవంశీ యూత్ అసోసియేషన్ మరియు లింగంపల్లి గ్రామం భగత్ సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలలో రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి కరుణాశీస్సులు ఎల్లప్పుడూ కురవాలి. ప్రజలందరూ ఆరోగ్యంతో, ఆనందంతో, సుఖశాంతులతో వర్ధిల్లాలి" అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:30నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలుదుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు సుఖ, సంతోషాలను ఆకాంక్షించారుఎం.టి. విభాగంలో వాహనాల పూజ నిర్వహణజిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్అడిషనల్ ఎస్పీ రమేష్, యస్బి సీఐ రాము, 2టౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

గ్రూప్ రాజకీయాలకు తావు ఇవ్వొద్దునాకు అవకాశం రాకున్నా నన్ను నమ్ముకున్న నాయకులను గెలిపించుకునే భాధ్యత నాపై ఉంది కడియం శ్రీహరి అభివృద్ధియే రేపటి స్థానిక సంస్థల గెలుపుకు నాంది కావాలి మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/లింగాల ఘనపురం:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి అన్నారు.మండలంలోని నెల్లుట్ల గ్రామంలో తన వ్యక్తిగత కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాల నుండి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవ శాసన సభ్యులు కడియం శ్రీహరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపు కొరకై కృషి చేయాలన్నారు.నాకు అవకాశం రాకున్నా నాతో పాటుగా కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న ప్రతి నాయకునికి సముచిత గౌరవం దక్కే విధంగా నా పూర్తి సహకారం ఉంటుందన్నారు.నియోజవర్గంలో అభివృద్ధి ఎజెండాగా కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజవర్గంలో ఆదర్శవంతమైన పాలన అందిస్తూ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే రేపటి రానున్న ఎన్నికల ఫలితాలు రెఫరెండంగా నిలవాలన్నారు.మండలంలో మొట్టమొదటిసారి గోదావరి జలాలతో అన్ని చెరువులు నింపడం జరిగిందన్నారు.రెండో పంటకు కూడా జలాశాయాలు సిద్ధంగా ఉన్నాయి.మండలంలో వివిధ గ్రామాల ఎస్సి కాలనీల నందు 2.75 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది.జీడికల్ నుండి జనగామకు డబుల్ బిటి రోడ్డు మంజూరు చేయడం జరిగింది.రెండు సంవత్సరాల కాలంలోనే మెజార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోగలిగాం.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం మెండుగా ఉంటుంది అని అన్నారు.మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరు శివకుమార్,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎస్ఐ దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పొత్కపల్లి జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో మంగళవారం, భారత్ పెద్దపల్లి జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షాట్‌పుట్ వంటి విభిన్న క్రీడలు నిర్వహించారు, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, రెండు మండలాల నుంచి వచ్చిన ప్రతిభావంతులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. క్రీడాకారుల ఉత్సాహభరిత ప్రదర్శన పాఠశాల వాతావరణాన్ని క్రీడా మైమరచికతో నింపింది. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ గుజ్జుల కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు యువత జీవనంలో క్రమశిక్షణ, ఆరోగ్యం, పట్టుదల పెంచుతాయని పేర్కొన్నారు. స్థానిక ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బ్లాక్ లెవల్ మెంబెర్ మహేష్, వ్యాయమ ఉపాధ్యాయులు వేల్పుల హరికృష్ణ, కోతిరెడ్డి రాజేందరరెడ్డి,కోతిరెడ్డి,ప్రశాంత్ రెడ్డివిద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు విస్తృతంగా పాల్గొన్నారు. క్రీడలు ఆరోగ్యకరమైన పోటీ మానసికత, సామూహిక దృఢత్వం పెంపొందించడంలో ఆదర్శనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## వలిగొండలో సద్దుల బతుకమ్మ వేడుకలు



వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలోని బస్టాండు ఎదురుగా అయ్యప్ప కాలనీలో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు అయ్యప్ప కాలనీవాసులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఆడపడుచుల అట్టహాసమైన బతుకమ్మ పండుగలో అయ్యప్ప కాలనీ మహిళలు చక్కటి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ కాలనీవాసులతో ఉత్సాహభరితంగా పూల అలంకరణ అందాల ప్రదర్శన ఆటలు పాటలు సాంప్రదాయ నృత్యాల ద్వారా బతుకమ్మ వేడుకలను మరింత రసవత్తరంగా తీర్చిదిద్దారు కాలనీవాసులు మాట్లాడుతూ ప్రతి ఆడపడుచు వేడుకలలో భాగస్వామి కావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు.

## గుర్రంపోడు మండల కేంద్రంలోని దుర్గామాత వద్ద మహా అన్నదాన కార్యక్రమం.



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా గుర్రంపోడు మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత మంగళవారం దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దుర్గామాత వద్ద గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్, గాలి శ్రీను గౌడ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కమతం జగదీశ్ రెడ్డి,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెలుగు దేవాలయ కమిటీ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్ మండల బీఆర్ఎస్ యువజన నాయకులు కూనూరు సైదిరెడ్డి,కుప్ప పృధ్విరాజ్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ గౌడ్,కూరాకుల లింగయ్య యాదవ్,దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గుర్రంపోడు మండల కేంద్ర ప్రజలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పెట్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 30 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజికవర్గం హఫీజ్ పెట్ లో ఆలయ కమిటీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "అంగరంగా వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మొదట బహుమతి 50 గ్రాముల వెండి లక్ష్మి నాణాన్ని అందజేశారు. రెండు బహుమతికి 30 గ్రాముల లక్ష్మి నాణాన్ని అందజేశారు. మూడో బహుమతిని 10 గ్రాముల లివెండి లక్ష్మి నాణాన్ని అందజేశారు. బాలింగ్ సత్తయ్య మెమోరియల్ ఫౌండేషన్ తరపున ఆయన తనయుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ విజేతలకు బహుమతులు అందజేశారు. మొదట బహుమతిని 15,000, రెండవ బహుమతిని 10,000, మూడో బహుమతిని 5000 రూపాయలను విజేతలకు అందజేశారు. అనంతరం గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి..

ప్రజాగొంతుక//నర్సాపూర్//కౌడిపల్లి సెప్టెంబర్30//నల్లపోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం కౌడిపల్లి మండలం తునికి నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు.ఆమె వెంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్,అమర్ సింగ్,మాజీ సర్పంచ్ ఏళ్ళమయ,ప్రవీణ్ కుమార్,మాజీ సర్పంచ్ సాయ గౌడ్,మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి,మాణిక్య రెడ్డి,రామాంజనేయులు,ప్రతాప్ గౌడ్,కిరణ్,నర్సింలు, శేఖర్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు



## శేరిలింగంపల్లి డివిజన్ లో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 30 (ప్రజాగొంతుక) : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని లింగంపల్లి విలేజ్, రాజీవ్ గృహకల్ప, ఆరంభ టౌన్షిప్ మరియు పలు కాలనీల్లో ఆయా ఉత్సవ కమిటీ వారు ప్రతిష్టించిన శ్రీదుర్గా మాత అమ్మవారిని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం లింగంపల్లిలో చండీ హెూమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనటువంటి సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాటలు పాడుతూ.. సాంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ, తెలంగాణ ఆడబిడ్డలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %బూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్, మాజీ ప్రెసిడెంట్ రవీంద్ర రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్, ట్రెజరర్ సుధా, ఆర్గనైసింగ్ సెక్రటరీ విజయలక్ష్మి, కుటుంబ రావు, విక్రమ్, పాత్రికేయ మిత్రుడు ఎల్లేష్, హరి, భగత్ సింగ్ యూత్ ప్రణయ్, గౌతమ్, వినయ్, రాకేష్, నవీన్, విక్రమ్ యాదవ్, రాజేష్, హేమంత్, మహిళలు భాగ్యలక్ష్మి, చంద్రకళ, కళ్యాణి, లక్ష్మి, కుమారి, జయ, జయమ్మ, సుధారాణి, పుష్ప, గౌసియా, కమళ, రోజా ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## పుట్టుపంచల మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 30 పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్‌లో శ్రీనగర్ కాలనీకి చెందిన రాజు కుమారులు సత్య వరుణ్ కూతురు ప్రణతి పుట్టుపంచలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ఆల్ ఇండియా బంజారా ప్రెసిడెంట్ రాములు నాయక్ పాల్గొనగా ప్రిథ్వీరాజ్ రాములు నాయక్ కలిసి భోజనం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి సాంప్రదాయ వేడుకలు కుటుంబ బంధాలను మరింత గాఢం చేస్తాయి పిల్లలు ఆరోగ్యంగా సంతోషంగా ఎదగాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ వేడుకలో స్థానిక నాయకులు యువత ప్రజలు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు



## లింగంపల్లి గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:30:: చిల్పూర్ న్యూస్::తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మంగళవారం మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో! బంగారు బతుకమ్మ ఉయ్యాలో!! అంటూ చిల్పూర్ మండలంలోని, లింగంపల్లి గ్రామం మారుమోగింది. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. మరియు మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు గ్రామ పంచాయితీ కార్యదర్శి తగినవిధంగా అన్నీ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం సమయాన ప్రధాన కూడలి వద్ద ముగ్గులు వేసి బతుకమ్మలు పెట్టి, ఏర్పాటు చేసిన డీజే సౌండ్ పాటలకు అనుగుణంగా మహిళలు ఆటలు ఆడారు. వేదపండితులతో బతుకమ్మలకు పూజలు నిర్వహించి, అనంతరం అందరూ గ్రామ పెద్ద చెరువు వద్ద బతుకమ్మలను పెట్టి అంగరంగ వైభవంగా ఉంత్సాహంతో, పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడారు అనంతరం పోయిరా బతుకమ్మ మళ్ళీరా బతుకమ్మ అంటూ గ్రామ చెరువులో గంగమ్మ తల్లికి సమర్పించి నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం01 అక్టోబర్ 2025



## ముందుగా అందరికీ సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 30 ఈరోజు రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ సండే మార్కెట్ ఆవరణంలో పెద్ద ఎత్తున హంగు ఆర్భాటాలతో కూడిన ఏర్పాట్లను చేసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళామణులు హాజరై బతుకమ్మ జరుపుకుని బతుకమ్మ ఆడుకుని ఎంతో సంతోషంగా గడిపారు ఎన్నడూ లేని విధంగా బతుకమ్మ పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు అలాగే పలువురు జడ్జిలు ఎంతోగానో పరిశీలించి పలు ఉత్తమైన బతుకమ్మ లను ఎంపిక చెయ్యడం జరిగింది అందులో మొదటి బహుమతిగా 20,000 రూపాయిల గెలుచుకున్నది ఊరెళ్ల లక్ష్మి రెండవ బహుమతిగా 15,000 రూపాయిల గెలుచుకున్నది విజయలక్ష్మి మూడవ బహుమతిగా 10,000 రూపాయిలు గెలుచుకున్నది రాములమ్మ అలాగే ఐదు పట్టు చీరలు కన్సోలేషన్ ప్రైజెస్ గా పలు బతుకమ్మలకు అందించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పలువురు ముఖ్య నాయకులు పాల్గొని ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు

# తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి, బతుకమ్మ కు ప్రత్యేక స్థానం





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 30 )మెదక్ పట్టణం లోని రామాలయం గుడిలో కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు. తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు.ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు. మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ అని వివరించారు.



## తమ్ముడపల్లి గ్రామంలో కుంకుమ అర్చన పూజలు..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,తమ్మడపల్లి గ్రామంలో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా మంగళవారం రోజున కుంకుమార్చన చేయడం జరిగింది. అమ్మవారికి ప్రత్యేక మొక్కలు చెల్లించి ,అందరూ బాగుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యగారు కార్తీక్ శర్మ గణేష్ యూత్ టీం సభ్యులు రంగు బాలకృష్ణ బెజడి మధుకర్ రెడ్డి, కాసగోని రాజశేఖర్, పద్మ అజయ్, కుమార్ ,దొమ్మాట రాకేష్ ,రంగు భానుచందర్ ,మేకల మధు, పగిడిముంతల శ్రీధర్ ,కంసాని జయవర్ధన్ రెడ్డి ,రంగు తరుణ్ గౌడ్, మట్టి అశోక్ ,పయ్యావుల లోకేష్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి సద్దుల బతుకమ్మ వేడుకలు మండలంలోని పెంబర్తి గ్రామంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి.వాడ వాడలా మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాటలు పాడుతూ.. సాంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు.దుర్గామాత ఆలయం వద్ద మహిళలు బతుకమ్మ ఆడుతూ సంబరాలు ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రముఖులు సంబరాలను తిలకించారు.అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై లు రాజేష్,చెన్నకేశవులు ఆధ్వర్యంలో పోలీసు గస్తీ నిర్వహించారు.



## దుర్గామాతకు మొక్కులు చెల్లించిన కావ్యబాపురెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్న రామ చర్ల గ్రామంలో దుర్గామాత కు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కావ్యబాపురెడ్డి ప్రత్యేక మొక్కలు చెల్లించి, హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ దుర్గా మాత ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నారు.

## దేవినవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు





ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం దేవినవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజున ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి మరియు ఓదెల గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మవారికి పూలమాలలతో అభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ప్రతి వయస్సు, వర్గానికి చెందిన భక్తులు ఉచితంగా భాగస్వామ్యం అయ్యేలా ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని మరింత ఘనతగా నిర్వహించడంలో సహకరించారు. దేవి భక్తుల ఆరాధనకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుందర అలంకరణ, భక్తిమంతమైన వాతావరణం ప్రతిఒకరికి ఆనందాన్ని ప్రసాదించింది. పిట్టలఎల్లయ్యపల్లి మరియు ఓదెల గ్రామస్తులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొని సాంప్రదాయానికి అనుగుణంగా పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రజలకు నూతన ఉత్సాహాన్ని నింపడం, సంప్రదాయ విలువలను మరింత ప్రబలంగా నిలబెట్టడం ముఖ్య లక్ష్యంగా నిలిచింది.



## గౌతమ్ నగర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సారయ్య

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవి అమ్మవారి వద్ద గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి సారయ్యఆధ్వర్యంలో అమ్మవారి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాపోలు రాములు, దానగల యాదగిరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముత్యాలు, సలాదారుగాపూర్, మాజీ అధ్యక్షులు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ